ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 14 | జూన్ | 2024 | పేజీలు : 5

# ఫిట్ లెస్..!



- -బడి బస్సులకు నిర్వహించని ఫిట్ నెస్ పరీక్షలు
- -కాలం చెల్లిన బస్సులతో నెట్టుకొస్తున్న విద్యాసంస్థలు...!
- -ఇల్లందులో బస్సులన్నీ అన్ ఫిట్..?
- -ఆందోళనకు గురవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు..!

**ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి**

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ పాఠశాలల యాజమాన్యాలు బస్సుల ఫిట్ నెస్ పరీక్షలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేటు విద్యాసంస్థల బస్సులకు ఫిట్ నెస్ పరీక్షలు కనీసం ఇప్పటి వరకు నిర్వహించకపోవడం ఏమిటో అర్థం కాని పరిస్థితి. దీంతో చాలా బస్సులు ఫిట్ నెస్ లేకుండానే రోడ్లెక్కుతున్నాయి. వాస్తవానికి మే 15 నుంచి జూన్ 12 తోపే బస్సుల ఫిట్ నెస్ చేయించుకోవాల్సి ఉంటుంది. అయినా కానీ విద్యా సంస్థల యజమానులు ఫిట్ నెస్ చేయించాలని కనీసం పట్టించుకోవడం లేదు. ఫిట్ నెస్ ఉంటేనే ఆ బస్సు రోడ్డు ఎక్కాల్సి ఉంటుంది. అందుకోసం ఏటా మే 15 నుండి జూన్ 12వ తేదీ వరకు రవాణా అధికారుల వద్ద ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు

2లో ▶





## ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో...

# దోపిడీ

- ఆగస్టు 15 నాటికి 20 వేల ఎకరాలకు గోదావరి నీళ్లను అందిస్తాం..
- సీతారామ ప్రాజెక్టు రీ డిజైనింగ్ పేరిట 20వేల కోట్లు పెంచారు..
- ఏన్కూరు లింకు కెనాల్ కు 72 కోట్ల నిధులు మంజూరు...
- గత ప్రభుత్వం 8వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరా కూడా సాగునీరు ఇవ్వలేదు...
- సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ పనులను పరిశీలించిన మంత్రుల బృందం
- ఇరిగేషన్ అధికారుల సమీక్షలో మాట్లాడిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఉత్తమ్ కుమార్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 13, ప్రజాజ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మవారి పల్లి గ్రామంలోని సీతారామ ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటరీ వద్ద గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర నీటిపారుదల, ఆహారం పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార చేనేతల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. హెలిక్యాప్టర్లో చేరుకుని సీతారామ ప్రాజెక్టు వ్యూ పాయింట్ సందర్శించి, ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. వ్యూ పాయింట్ వద్ద సాగునీటి అధికారులు ఏర్పాటుచేసిన సీతారామ ప్రాజెక్ట్ ఫోటో ప్రజెంటేషన్ ను మంత్రుల బృందం తిలకించారు. ఇప్పటివరకు పూర్తయిన సీతారామ ప్రాజెక్టు పనుల వివరాలను డిప్యూటీ సీఎం, మంత్రులకు సాగునీటి పారుదల శాఖ అధికారులు వివరించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పంప్ హౌజ్ –1 వద్దకు చేరుకుని పంప్ హౌస్ పనులను పరిశీలించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌజ్ –1 కంట్రోల్ రూమ్ లో పవర్ సప్లై ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రులతో కలిసి ప్రారంభించారు. అనంతరం సీతారామసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వి.కే. రామారం గ్రామం వద్ద ఉన్న పంప్ హౌజ్– 2 పనులను మంత్రుల బృందం పరిశీలించింది. అక్కడి నుండి అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం పూసగూడెం గ్రామంలోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌజ్ –3 ని సందర్శించి పనులను పరిశీలించారు. కెనాల్ వెంట 63 కిలోమీటర్లు ప్రయాణం చేసిన మంత్రుల బృందం 6 గంటల పాటు సీతారామ ప్రాజెక్టు పనుల పరిశీలించింది. పనుల పరిశీలన అనంతరం ఉపముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనులు, కొనసాగుతున్న కెనాల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావలసిన నిధులు

మిగతా 2 లో.. ▶





## సర్కారు భూములు...

# స్వాహా..!

- పది ఎకరాలపై కన్నేసిన రియల్ మాఫియా.. ఏజెన్సీలో అడ్డగోలు భూకబ్జాలు..
- అనుమతులు లేకుండా వెలుస్తున్న వెంచర్లు.
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు..

**కొత్తగూడెం, జూన్ 13, ప్రజాజ్యోతి**

సర్కారు భూములన్ని స్వాహా అవుతున్నాయి. కాళీ జాగా కనబడితే చాలు నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాలు చేస్తున్నారు. కోట్ల విలువ చేసే భూములన్నీ రియల్ మాఫియా కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయి. ఇది ప్రభుత్వ భూమి అని రెవిన్యూ అధికారులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినప్పటికీ అవన్నీ వారికి పట్టనన్నట్టుగా వ్యవహరిస్తూ వెంచర్లు వేస్తున్నారు. చుంచుపల్లి మండలం సర్వేనెంబర్ 137/అ/1/2, లక్ష్మీదేవిపల్లి మండలం సర్వేనెంబర్ 98/2, ఏరియాలలో అక్రమ వెంచర్ల దందా కొనసాగుతుంది. ఆర్థిక బలంతో కొందరు, రాజకీయ అండదండలతో మరికొందరు చెల్లరేగిపోతూ ప్రభుత్వ, గిరిజన భూములను అందిన కాడికి దోచుకొని అమ్ముకుంటున్నారనే ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతమైన లక్ష్మీదేవి పల్లి, చుంచుపల్లి మండలాలలో

మిగతా 2 లో.. ▶

# ప్రాజెక్టుల రీ డిజైన్ పేరుతో దోపిడీ...





(మొదటి పేజీ తరువాయి)

ఎదురవుతున్న సమస్యలను ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు. సమీక్ష లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి ఎన్కూరు లింకు కెనాల్ ను పూర్తి చేసి లక్షా ఇరవై వేల ఎకరాలకు గోదావరి నీళ్లను అందిస్తుందని తెలిపారు. కేవలం రూ. 2654 కోట్లతో పూర్తయ్యే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను సీతారామ ప్రాజెక్టుగా రీ డిజైన్ చేసి 20 వేల కోట్ల రూపాయలకు గత ప్రభుత్వంలో పెంచారన్నారు. దశాబ్ద పాలనలో సీతారామ ప్రాజెక్టుపై ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టిన గత ప్రభుత్వం ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షలు చేశామన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడానికి సమీక్షించమన్నారు. సీతారామ ప్రాజెక్టు కు ఎన్ఎస్పిఎల్ కెనాల్ కు లింకు చేయడానికి 9 కిలోమీటర్లు ఉన్న ఎన్కూర్ లింక్ కెనాల్ ను పూర్తి చేయడానికి 72 కోట్లు రూపాయలు మంజూరి చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముందు ఈ పనులను సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వైరాకు వచ్చి శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా పంప్స్ ట్రయల్ రన్ చేయడానికి కావలసిన పవర్ సప్లై కోసం నిధులు ఇచ్చామన్నారు. పంప్స్ ట్రయల్ రన్ ప్రాసెసింగ్ కొనసాగుతుందని చెప్పారు. ఎన్కూర్ లింకు కెనాల్ ను రాజీవ్ కెనాల్ గా నామకరణం చేస్తున్నట్టు వెల్లడించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌజ్ 1, 2, 3 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ పనులు తొందరలోనే మొదలు పెడతామని వెల్లడించారు. సమీక్ష లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కాలేశ్వరం ప్రాజెక్టుకు 90400 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కేవలం 93000 ఎకరాల కొత్త ఆయకట్టు మాత్రమే సాగులోకి తీసుకువచ్చిందని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు కు 27 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి గత ప్రభుత్వం ఒక ఎకరం కూడా కొత్త ఆయకట్టు తీసుకురాలేదన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 9000 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఒక ఎకరం కొత్త ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం మొదలుపెట్టిన ఏ సాగునీటి ప్రాజెక్టులను 10 సంవత్సరాల పాలనలో పూర్తి చేయలేదని అన్నారు. తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో సాగునీరు ఇవ్వడానికి ఇరిగేషన్ శాఖ ప్రణాళికను తయారు చేసుకొని ముందుకు పోతున్నదని వివరించారు. 2000 కోట్లతో పూర్తయి రాజీవ్ సాగర్ ను సరైన కారణం లేకుండా రీ డిజైన్ చేసి 20 వేల కోట్ల రూపాయలకు గత ప్రభుత్వం పెంచడం వెనుక ఆంతర్యం ఏంటో ప్రజలకు అర్థం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గోదావరి నది జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీసుకొచ్చి సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రీడిజన్ పేరిట తప్పుడు నిర్ణయం తీసుకొని రాష్ట్రానికి హార్దిక భారం మోపినప్పటికీ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు సీతారామ ప్రాజెక్టు పూర్తి కావడానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కేంద్ర పర్యావరణ శాఖలో ఉన్న స్ట్రీలను తొలగించి పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు రైతులకు మేలు జరిగే విధంగా భారీ మధ్య చిన్న తరహా సాగునీటి పెండింగ్ ప్రాజెక్టును ఖమ్మం జిల్లాలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, 1997- 98 లో దుమ్ముగూడెం ప్రాజెక్టు పేరున ప్రారంభమై, రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇందిరా రాజీవ్ ప్రాజెక్టుగా మారి, ఇప్పుడు సీతారామ ప్రాజెక్టుగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో 400 కోట్లతో ప్రారంభించిన పనులను బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు రీ డిజైన్ చేసి ఖర్చును 20 వేల కోట్లకు పెంచిందని, కానీ పనులు పూర్తి చేయలేదని అన్నారు. ఇప్పటివరకు ఒక ఎకరానికి కూడా నీరు అందజేయలేదన్నారు. నేటి వరకు 9,000 కోట్ల పని పూర్తయిందని, సాంకేతిక పరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గానికి కొత్త ఆయకట్టు పెరిగేలా కృషి చేస్తామన్నారు. రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఆలోచన లేకుండా ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యమైన పనులు పూర్తి చేయకుండా నిధులు ఖర్చు చేయడంతో పరిస్థితి బూడిదలో పోసిన పన్నీరులా మారిందన్నారు. గోదావరి నీళ్లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1,20,000 ఎకరాల ఆయకట్టు, నాగార్జునసాగర్ కాల్వ కింద నీరు అందేలా ప్రయత్నిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా రైతులకు న్యాయం చేసేందుకే నలుగురం మంత్రులం వచ్చామన్నారు. ప్రణాళిక బద్ధంగా పనిచేసి ఆగస్టు 15 కల్లా జిల్లాలోని రైతులకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ సిబ్బందిని మంత్రి ఆదేశించారు. కొత్తగూడెం,ఇల్లందు, పినపాక నియోజకవర్గాల రైతులకు ఆయకట్టు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు రామ సహాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్యే లు పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఇర్రిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, అధికారులు, పాల్గొన్నారు.

# ఫిట్ లెస్..!

(మొదటి పేజీ తరువాయి)



బస్సుల వాహన సామర్థ్య పరీక్షలు చేయించు కోవాల్సి ఉన్నా ఇంత వరకు పలు పాఠశాలల యాజమాన్యాలు ఫిట్ నెస్ పరీక్షలు చేయించలేదు. బడి బస్సు లో డొల్లతనం కనిపిస్తుంది. పలు విద్యాసంస్థల యాజమా న్యాలు తమ వాహనాలకు వాహన సామర్థ్య పరీక్షలు చేయించుకునే రోడ్డెక్కిస్తేస్తున్నాయి.. విధిగా ఫిట్ నెస్ పరీక్షలు చేయించాల్సి ఉన్న పాఠశాలల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఫిట్ నెస్ లేని బస్సులతో కొన్ని ఏళ్ల నుంచి ఆయా పాఠశాలల యాజమాన్యాలు కాలం వెల్లదిస్తున్నాయనే విమర్శలు లేకపోలేదు. విద్యార్థులను వివిధ ప్రాంతాలకు చేరవేస్తూ వారి బంగారు జీవితాలతో చెలగాటం అడుతున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలల యాజమా న్యాలు తమను అడిగేవారేవ్వరూ లేరనే ధీమాలో నిర్లక్ష్యంగా వ్యవహారించడం జరుగు తుందని సమాచారం. ఫిట్ నెస్ పరీక్షలు చేయించుకోకుండా బస్సులు రోడ్లపైకి వస్తే అనుకోని ప్రమాదాలు సంభవిస్తే తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి పరిస్థితులు నెలకొంటా యని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నిబంధనలు పక్కాగా..**

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ స్కూల్ బస్సును తప్పనిసరిగా ఫిట్ నెస్ పరీక్షలు చేయించుకోవాలి. స్కూల్ బస్సు తప్పనిసరిగా ఎల్లో కలర్ తో పాటు నాలుగు వైపులా పాఠశాల పేరు ఖచ్చితంగా రాయించాలి. డ్రైవర్ కు ఐదేళ్ల సీనియర్ తో పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఖచ్చితంగా కలిగి ఉండాలి. డ్రైవర్ వివరాలను జిల్లా రవాణా శాఖ అధికారులకు తెలియజేయాలి. డ్రైవర్ తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలి. బస్సు లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించ కూడదు. అయినా కానీ ఆయా పాఠశాలల యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా విద్యార్థులను తరలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా రవాణాశాఖ అధికారులు స్పందించి ఇల్లందులో ఫిట్ నెస్ లేకుండా రోడ్లపైకి ప్రైవేటు పాఠశాలల బస్సులు రావడం వల్ల జరిగే ప్రమాదాలను నివారించేం దుకు అన్ ఫిట్ వాహనాలను గుర్తించి సీజ్ చేసి విద్యార్థుల ప్రాణాలు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

# సర్కార్ భూములు స్వాహా..



(మొదటి పేజీ తరువాయి)

పుట్టగొడుగులలో వెలుస్తున్న అక్రమ వెంచర్లకు అడ్డుకట్ట పడేదిన్నడో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. గిరిజన చట్టాలను తుంగలో తొక్కి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు 1/70 యాక్టు అమలులో ఉన్న ప్రదేశాలలో భూముల క్రయవిక్రయాలకు అనుమతులు లేనప్పుడు అక్రమ వెంచర్లకు అనుమతులు ఎలా వస్తున్నాయి అనేది ప్రశ్నార్థకంగా మారింది. చుంచుపల్లి మండలంలో చెరువును ఆక్రమించి వెంచర్లు చేస్తున్నప్పటికీ సదరు యజమానికి నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ వాటిని పట్టించుకోకుండా వెంచర్ పనులను వేగవంతం చేస్తున్నారంటే రియల్ మాఫియా ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. ఇటీవల జరిగిన జిల్లా రివ్యూ మీటింగ్ లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీచేసిన విషయం విధితమే. అయినప్పటికీ ఇలాంటి కబ్జాలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతులు లేని వెంచర్లు భూకబ్జాలకు పాల్పడిన వ్యక్తులపై ఏమాత్రం చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి మరి.

# లాభాలు ప్రకటించి కార్మికులకు 35 శాతం వాటా ఇవ్వాలి

**ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:** 2023-24 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించి కార్మికులకు 35 శాతం వాటా ఇవ్వాలని ఏఐటీయూసీ అను బంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగ య్య కోరారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి డిపెండెంట్ వయసు 35 నుంచి 40 సంవత్సరాలకు పెంపు ఎఐటియుసి కృషి ఫలితమేనన్నారు. నూతన గనుల కోసం పోరాటం చేయడం జరుగుతుందని, జెకెఓసి



విస్తరణ వేగవంతం చేయాలని, బొగ్గు తీసే పనులు ప్రైవేటు సంస్థకు ఇవ్వవద్దని డిమాండ్ చేశారు. సింగరేణి నూతన గనులకు శ్రీకారం చుట్టాలని కార్మికులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. అనంతరం హెడ్ ఓవర్ మెన్ రమేష్ ఎఐటియుసి లో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, క్లర్క్ స్టాఫ్ ఇంచార్జి షేక్ ముస్తఫా, ఫిట్ కార్యదర్శులు సంజీవ చారి, బొల్లి కొమరయ్య, బొల్లెద్దు శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, ఆర్. పైడి రాజు, లచ్చిరామ్, అనిత, బానోత్ బాలాజీ, నూనె శ్రీనివాస్, జయరాజ్, జక్కుల శ్రీనివాస్, తిరుమల రావు, చాంద్ పాష, వీరన్న, దాట్ల శ్రీకాంత్, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వాడల్లో సమస్యలు పరిష్కరించండి

**ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జేకే కాలనీ కార్మిక వాడల్లో కార్మికుల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని కోరుతూ గురువారం మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఏరియా జియం జాన్ ఆనంద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక వాడల్లో కోతుల బెడద వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా కోతులు పిల్లలపై దాడి చేయడంతో పాటు



క్వార్టర్స్ లోకి ప్రవేశించి పప్పులు, బియ్యం తీసుకెళ్లి భయానకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ప్రతి రోజు విద్యుత్ కోతలు పెరుగుతున్నాయని, వేసవికాలం అయినందున విద్యుత్ కోతలు లేకుండా చూడాలన్నారు. గతంలో విద్యుత్ కోతలు, కోతుల బెడద ఉండేది కాదని గుర్తు చేశారు. ఇలాంటి వాటి వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం జరుగుతుందని పేర్కొన్నారు. జేకే కాలనీలో దోమల సంచారం వల్ల ఇప్పటివరకు ఫాగింగ్ చేయకపోవడం వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వచ్చే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. కార్మిక వాడల్లో సమస్యలపై జియం సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సమస్యలను త్వరగానే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేకే కాలనీ కార్మికుల కుటుంబ సభ్యులు భాగ్య లక్ష్మి, విజయ లక్ష్మి, చోటి బీ, నరసమ్మ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## రాధక్క మరణం విప్లవ ఉద్యమానికి తీరని లోటు

**టేకులపల్లి, జూన్ 13, ప్రజాజ్యోతి:** రాధక్క మరణం విప్లమ ఉద్యమానికి తీరని లోటని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నోముల భాను చందర్ అన్నారు. గురువారం కామ్రేడ్ రాధక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ రాదక్క చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరిగానే కాకుండా ప్రత్యక్షంగా ప్రతిఘటన పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. గోదావరి లోయ పోరాట ప్రాంతమైన ఇల్లెందు, బూర్గంపాడు, భద్రాచలం, వరంగల్, ములుగు ప్రాంతాల్లో సాయిధ దళాలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు. అనేకమార్లు పోలీసుల దాడులను ఎదుర్కొని, ఎలాంటి ఒడిదడుగులు లేకుండా నికార్సైన విప్లవ నేతగా నిలిచారని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమంలో తలెత్తిన రివిజనిస్ట్, మితవాదం పెడ ధోరణులకు , వ్యతిరేకంగా ఆమె మనోధైర్యంతోటి పోరాడారని గుర్తు చేశారు. కామ్రేడ్ రాధక్కపై మితవాదులు, దుష్ప్రచారాలు అనేక దాడులు సాగించినప్పటికీ ఆమె గుండె ధైర్యంతో ఎదుర్కొన్నారని తెలిపారు. రాధక్క విప్లవ ఉద్యమంలో జీవితాంతం నిలిచి



పోరాడి, జూన్ 11, 2024 నా హైదరాబాదులో వృత్యాప్యంతో పాటు, క్యాన్సర్ వ్యాధి బారిన పడి తుది శ్వాస విడిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య హర్జ, అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి నర్సింగ్, ఐఎఫ్టియు నాయకులు మంచ, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు నోముల కళావతి, నాయకులు తోటకూరి సతీష్, నరేందర్, భూక్య. కిర్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి బడిబాట.. చిన్నారుల జీవితానాకీ పూలబాట..

### వార్డ్ కౌన్సిలర్ సాహెరా బేగం..



**కొత్తగూడెం, జూన్ 13, ప్రజాజ్యోతి:** అంగన్వాడి బడిబాట చిన్నారుల జీవితానికి పూలబాట అని వార్డ్ కౌన్సిలర్ సాహెరా బేగం అన్నారు. గురువారం మున్సిపల్ పరిధి లోని 25 వార్డులో లోనీ గాజులరాజం బస్తి 5, 6, 7 సెంటర్ల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. . ఈ సందర్భంగా సాహేర బేగం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలు లోపు బడి బయట పిల్లల్ని తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని కోరారు. అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు మానసిక శరీరకవృద్ధి, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్యపరీక్షలు, పౌష్టికాహారం, ఆటపాటలతో కూడిన విద్యా సామూహిక అక్షర అభ్యాసాలు, పాలు గుడ్లు, ఒక పూట సంపూర్ణ ఆహారం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అంగన్వాడి బడిబాట కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శారద, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, శైలజ, రాజకుమారి, అయ్యలు, ఆర్. పి లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



**ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:** వర్షాకాలం సమిపిస్తున్న తరుణంలో మున్సిపల్ పరిధిలో ముందస్తుగా 14, 16 వార్డులలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ గురువారం కొనసాగింది. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ యాదగిరి ఉదయాన్నే పారిశుద్ధ కార్మికులతో పాటే వెళ్లి అక్కడ దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం వచ్చే లోపు శానిటేషన్ పనులన్నీ పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా చేసుకొని ముందుకు వెళున్నామని తెలిపారు. పారిశుద్ధ కార్మికుల శ్రమను వృధా చేయకుండా పట్టణ ప్రజలందరూ కార్మికులకు సహకరించాలని కోరారు. చెత్తను ఎట్టి పరిస్థితిలో బయట వేయకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య వ్యవస్థ పటిష్టంగా ఉండాలి

**ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:** వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య వ్యవస్థను పటిష్టం చేయాలని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. పట్టణంలో వర్షాకాలంలో అంటువ్యాధులు




ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. దోమలు రాకుండా ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. చెత్తను బయట ఎక్కడ వేయకుండా చూడాలని, పారిశుద్ధ్య వాహనాల్లోనే చెత్తను వేయాలని కోరారు. రెవెన్యూ పెంచేందుకు అధికారులు కార్యచరణ రూపొం



దించుకోవాలన్నారు. ఇంటి, పంపు టాక్స్ పట్టణ ప్రజలు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. టెండర్ పిలిచిన షాపులను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులు పట్టణంలో ఎక్కడ ఎంక్రోజ్మెంట్ జరిగిన వెంటనే వారిపై చర్యలు తీసుకునే విధంగా ఉండాలని సూచించారు. పర్మిషన్ లేని కట్టడాలకు వెంటనే నోటీసు లు ఇవ్వాలన్నారు. ఇల్లందు పట్టణ రహదారి ఇరువైపులా ఏక్కడ ఎంక్రోజ్మెంట్ జరిగినా వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. నిర్మాణంలో ఉన్న కట్టడాలను వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అసంతృప్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని తెలిపారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో బ్లీచింగ్ పౌడర్ ప్రతి వార్డుకు పంపించాలని, నీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, డిఈ నవీన్, మేనేజర్ అంకు షావలి, ఏఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, ఏఈ శంకర్, టిపిఓ సతీష్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, జూనియర్ అసిస్టెంట్లు జవాన్లు పాల్గొన్నారు.

## మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే తెల్లం



**భద్రాచలం,జూన్ 13,ప్రజాజ్యోతి:**

భద్రాచలం కునవరం రోడ్ లో కొండివీటి సవరయ్య అనారోగ్యంతో మరణించిగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం ఇచ్చిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు మండల నాయకులు నర్రా రాము,బోగల శ్రీనివాస్ రెడ్డి,పిలక వెంకటరమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారంతపు సంత వేలం పాట వాయిదా

**టేకులపల్లి, జూన్ 13,ప్రజాజ్యోతి:**

మండలలోని గోలియా తండా, టేకులపల్లి ఉమ్మడి గ్రామ పంచాయతీ కోదండ రామాలయం ప్రాంగణ వారంతపు సంత వేలం పాట మండల ప్రజా పరిషత్ అధికారి జి. రవీందర్, ఎంపీఓ గణేష్ గాంధీ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ప్రభుత్వం మద్దతు ధర రాని కారణం వల్ల వేలంపాటను వాయిదా వేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## ఎల్ఎస్ఎన్ ఓబి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**టేకులపల్లి, జూన్ 13,ప్రజాజ్యోతి:**

కెఓసిలోని ఎల్ఎస్ఎన్ ఓబిలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు, హెల్పర్స్, ఆపరేటర్స్, బ్లాస్టింగ్, వివిధ సెక్షన్లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ కోరారు. గురువారం ఆందోళన నిర్వహించి సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు 10వ తేదీ వరకు వేతనాలు ఇవ్వాలని, 8 గంటల పని అమలు చేయాలని, పిఎఫ్, సేఫ్టీ వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరారు. 12 గంటల పని స్థానాల్లో టైర్ల సెక్షన్ వివిధ భాగాల కార్మికులకు 8 గంటల పని వర్తింప చేస్తున్నారని, మిగతా సమస్యలు అలానే పరిష్కారం కావడం లేదని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డ్రైవర్లకు, వివిధ భాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు, పెట్రోల్ అలవెన్స్ పెంచాలని, బ్లాస్టింగ్ కార్మికులకు ఎరుపు రంగు గల దుస్తులను ఇవ్వాలని, సేఫ్టీ రూల్స్ అమలు చేయాలన్నారు. కండిషన్ లో ఉన్న బండ్లను నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఎన్ కార్మికులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ ఆఫీస్ ను సందర్శించిన మేనేజర్ మధుసూదన శర్మ

**భద్రాచలం, జూన్ 13,ప్రజాజ్యోతి**




పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం ను భద్రాచలం మెయిన్ బ్రాంచ్ ఎస్బిఐ మేనేజర్ మధుసూదన శర్మ సందర్శించారు. పెన్షనర్లకు బ్యాంకు నందు వారందించే సేవలను పెన్షనర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెన్షనర్ల సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకో వలసిందిగా తెలియజేసినారు. సందర్శన సమయములో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్వీ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు వై మంగయ్య. కోశాధి కారి డి కృష్ణమూర్తి. ఉపాధ్యక్షులు ఎస్ రాజబాబు. కార్యదర్శి టి శివప్రసాద్. ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి. పంపన సత్యనారాయణ. నాయకులు ఎస్ ఐలయ్య. చుక్కా రాంబాబు బి రాజు. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. వి రాంబాబు. ఐ . వి .వి.సత్యనారాయణ. జయ రావు. వి రాంబాబు. కన్నయ్య లాల్. తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమంగా విధులు నిర్వహించారు

**రైతుశ్రేయస్సే లక్ష్యంగా పనిచేశారు... పలువురు రైతులు**

**యూనియన్ బ్యాంక్ మేనేజర్ పనితీరుపై పలువురు ప్రశంసలు**

**ఎన్నో నేర్చుకున్నాం... అజ్మీర శ్రీధర్ ఆర్ డి ఓ**





**అశ్వారావుపేట, జూన్ 13,ప్రజాజ్యోతి**

యూనియన్ బ్యాంకులో గత సంవత్సర కాలంగా మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ రైతు శ్రేయ లక్ష్యంగా పనిచేశారని అవసరమైన సమయంలో రైతులకు అందించాల్సిన రుణాల విషయంలో సకాలంలో అందించారని, పలువురు రైతు సంఘం నాయకులు రైతులు పేర్కొన్నారు. యూనియన్ బ్యాంకు లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళుతున్న మేనేజర్ ప్రవీణ్ ను పలువురు రైతు సంఘం నాయకులు రైతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వారావుపేట యూనియన్ బ్యాంక్ లో ప్రవీణ్ మంచి సేవలు అందించారని ప్రతి ఒక్కరితో కలుపుగోలుగా ఉంటూ ఖాతాదారులకు ఏమైనా సమస్యలు వస్తే వెంటనే స్పందించేవారన్నారు. బదిలీపై వెళ్తున్న ఆయన ఎక్కడున్నా మంచి సేవలు అందిస్తూ, మంచి పేరు తెచ్చుకుంటారన్నారు.

**ఎన్నో నేర్చుకున్నాం...అజ్మీర శ్రీధర్.. ఆర్ డివో**

మేనేజర్ గా ప్రవీణ్ బాధ్యతలు చేపట్టిన కొత్తలో కొన్నిసార్లు కఠినంగా వ్యవహరిస్తే బాధపడే వారుమని కానీ రాను రాను ఆయన పనితీరుపై, మాకు విధులలో సహకరించే విధానంపై ఆయనపై ఎంతో గౌరవం పెరిగిందని ఆర్టీవో శ్రీధర్ అన్నారు. ఆయన నిత్య విద్యార్థి అని ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా వ్యవహరిస్తూ అర్థమయ్యే రీతిలో సిబ్బందికి చెప్పేవారన్నారు. ఆయన నుంచి ఎంతో నేర్చుకున్నామని భవిష్యత్తులో మా విధులలో ఆయన మాకు నేర్పిన ప్రతి అంశం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు రైతులు రైతు సంఘం నాయకులు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: ప్రతీక్ జైన్



**భద్రాచలం 13 జూన్, ప్రజా జ్యోతి.**

ఆదివాసి గిరిజన గ్రామాలలో అక్కడక్కడ వర్షాలు పడుతున్న తరుణంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి, గిరిజనులకు వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మారుమూల అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన కుటుంబాలకు వైద్య సిబ్బంది మరియు వైద్యాధికారులు తాము పనిచేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్థానికంగా ఉంటూ 24 గంటలు గిరిజనులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు సబ్ సెంటర్ పరిధిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు గిరిజన ప్రజలకు తరుణ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ సమయపాలన పాటించాలని అన్నారు. ఎలాంటి జ్వర మైన రక్త పూతలు స్వీకరించి మలేరియా ఉన్నట్లయితే పూర్తి చికిత్స అందించి, మిగతా వ్యాధుల కోసం టీ హబ్ కి రక్త నమూనాలు పంపించి రిపోర్టులు వచ్చాక పూర్తి చికిత్స అందే విధంగా గిరిజన ప్రజలకు సహాయ, సహకారాలు అందించాలని అన్నారు. గ్రామ పంచాయతీలో మరియు మండల హెడ్ క్వార్టర్ లలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది లైన్ డిపార్ట్మెంట్ తో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి, గిరిజన ప్రజల ఆరోగ్య స్థితిగతుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పొల్యూషన్ గ్రామాలను ప్రభావిత,దత్తత గ్రామాలుగా గుర్తించాలి: బానోత్ వెంకట్

**బూర్గంపహాడ్, జూన్ 13, ప్రజాజ్యోతి:**





స్థానిక పాల్వంచ మండలంలోని కేటీపీఎస్ కర్మాగారం నుండి జల,వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో వెలువడుతుండటంతో ప్రజలు అనారోగ్యానికి గురౌతుండడంతో పాటు, ఆ బూడిద నీళ్లు తాగి పశువులు కూడా అనారోగ్య బారిన పడుతున్నాయి అలాగే రైతు వ్యవసాయ అవసరాలకు ఆ బూడిద నీళ్లను వాడటంతో సరైన దిగుబడి రాక నష్టపోతున్నాడు దీనికి కారణమైన కేటీపీఎస్ నుండి వెలువడుతున్న కాలుష్యాన్ని నియంత్రించే చర్యలు యాజమాన్యాలు మాత్రం చేపట్టడం లేదు. కనీసం తాత్కాలిక చర్యలు కూడా తీసుకోవడం లేదని బాధిత గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు .కేటీపీఎస్ కర్మాగారం జల మరియు వాయు కాలుష్యాన్ని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీజేవైఎం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ వెంకట్ పేర్కొన్నారు. అలాగే కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఇప్పటికైనా స్పందించి కేటీపీఎస్ నుండి వెలువడే బూడిద,వాయు కాలుష్యాన్ని తగ్గించి, కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు అన్ని విధాలుగా తగిన న్యాయం చేయాలి. కాలుష్యం తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని పేర్కొనడం జరిగింది. బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టినగర్, ఉప్పుసాక, సోంపల్లి, బూర్గంపాడ్ గ్రామాలను కేటీపీఎస్ పొల్యూషన్ ప్రభావిత గ్రామాలుగా గుర్తించి,దత్తత గ్రామాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

# నూతన పెట్రోల్ బంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**జూలూరుపాడు, జూన్, 13:ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలో భద్రాచలం ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బాంక్ ను వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మరియు జూలూరుపాడు మండల సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు లకావత్ గిరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ జూలూరుపాడు వంటి ఏజెన్సీ ప్రాంతంలో పెట్రోల్ బంక్ ను నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుద్దుకురి మధుసూదన్ రావు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, బీఆర్ఎస్ మండల నాయకులు కృష్ణ ప్రసాద్, చేపలమడుగు రామ్మూర్తి, తాళ్లూరి నవీన్, సాయిల నాగేశ్వరరావు, మండల



కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిల కృష్ణయ్య, నర్వనేని పుల్లారావు, దుద్దుకూరి నరసింహారావు,మాచినేని సత్యం, రామ్ శెట్టి రాంబాబు, రోకటి సురేష్ , కొల్లిపాక వెంకటేశ్వర్లు, అమ్రు ,మిర్యాల కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# మనుగడ కోసమే నిషేధిత సీపీఐ మావోయిస్టులు దుశ్చర్యలు

**మావోయిస్టుల చర్యలతో భయబ్రాంతులకు గురవుతున్న ఆదీవాసీ ప్రజలు**

**కొత్తగూడెం క్రైమ్, జూన్ 13, ప్రజాజ్యోతి:**





తెలంగాణ-చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన పూసుగుప్ప అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసీలు తాము అడవులలోనికి వెళ్ళాలంటే మావోయిస్టులు పెట్టిన మందు పాతరల వలన ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, పోలీసులు అట్టి సందేహాస్పద అటవీ ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేయగా బూబీ ట్రాప్స్ బయటపడ్డాయి. మావోయిస్టులు గుంతలు త్రవ్వి ఏర్పాటు చేసిన 58 బూబీ ట్రాప్స్ నుంచి 3350 పదునైన కడ్డీలను తొలగించి పోలీసులు వాటిని స్వాదీనం చేసుకోవడం జరిగింది. ఆదివాసీలకు మంచి చేస్తున్నామని మాయమాటలు చెబుతూ వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు ప్రవర్తిస్తున్నారు. తెలంగాణ-ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే అమాయకపు ఆదీవాసీ ప్రజలు మావోయిస్టుల దుశ్చర్యల వలన నిత్యం బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివాసీలు, జంతువులు సంచరించే ప్రాంతాలలో వారు అమర్చిన ఐఈడీఎస్, బూబీ ట్రాప్స్ వలన ఇప్పటికే చాలామంది ప్రాణాలను కోల్పోవడం,తీవ్రంగా గాయాల పాలవ్వడం జరుగుతుంది. కావున సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎదురు కాల్పులు జరిగినప్పుడు నిజనిర్ధారణ పేరుతో హడావిడి చేసే ప్రజాసంఘాలు ఆదివాసీల పట్ల జరిగే అన్యాయాల విషయంలో ఎందుకు ప్రశ్నించడం లేదు. ఆదివాసిల కోసమే మా పోరాటం అంటూ నీతులు వల్లించే మావోయిస్టు నాయకులు సరిహద్దు ప్రాంతాల్ని తమ ఆదీనంలోకి తీసుకుని,ఆ అటవీ ప్రాంతాన్ని ఒక కోటలాగా తయారు చేసుకుని ఎవ్వరూ తమ దగ్గరకు చేరకుండా ఇలాంటి నీచమైన పనులకు తెగబడుతున్నారు. తాము ఉన్న ప్రాంతాలను శత్రు దుర్భేద్యం పేరుతో,పోలీసుల నుండి రక్షణ అని చెప్తూ "జల్ జమీన్ జంగల్" తమవే అనుకుని జీవనం సాగించే అమాయక ఆదివాసీ గిరిజన ప్రజలను నివారించడానికి బూబి ట్రాప్స్, ఐఈడీఎస్‌లను అమర్చుకొని ఆదివాసిల ప్రాంతాల్లో వారికే రక్షణ కరువయ్యేట్లు చేస్తున్నారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పాడుతూ మావోయిస్టులు వారికి నచ్చిన విధంగా రాజ్యాలు సృష్టించుకొని అమాయకుల ప్రాణాలు తీస్తున్నారు. వ్యవసాయ రీత్యా,అటవీ ఉత్పత్తుల సేకరణలో భాగంగా సంచరించే ఆదివాసీలకు మావోయిస్టులు తీవ్ర నష్టం కలిగేలా చేస్తున్నారు. విద్యా, వైద్యం,రవాణా వంటి సౌకర్యాలను ఆదివాసీలకు అందకుండా మావోయిస్టులు అడ్డుపడుతున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు జరిగే నష్టానికి పూర్తి బాధ్యత మావోయిస్టు పార్టీ వహించాలి. తెలంగాణ-ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. కావున ప్రభుత్వానికి సహకరించాల్సిందిగా ప్రజలకు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తున్నది.

# శ్రీ షిర్డీసాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు

**అభిషేకాలు, అన్నదానాలలో భారీగా పాల్గొన్న భక్తులు**





**అశ్వారావుపేట, జూన్ 13, ప్రజాజ్యోతి:**

మండలంలోని షిర్డీసాయిబాబా మందిరాలలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వినాయక పురం గ్రామంలో ఉన్న షిర్డీసాయి బాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావు పేటలోని జంగారెడ్డిగూడెంరోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయిబాబా మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5 గంటల15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు. ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకిసేవచేసి, 8:30గంటలకు బాబాపవళింపు సేవను(శేజ్ హారతి) కొనసాగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు పంబిహరిబాబు, ముళ్ళపూడి సూరిబాబు, విమల శ్రీదేవి, పృధ్వీ,స్వప్న,గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

**ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలి**



**ములకలపల్లి, జూన్ 13, ప్రజాజ్యోతి:**

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుంచి వలస వచ్చి 30 సంవత్సరాలుగా ఇక్కడే స్థిర నివాసం ఉంటున్న ఆదివాసీల సమస్యలను పరిష్కరించి, ఎస్టీ సర్టిఫికేట్లు ఇవ్వాలని అదివాసీలు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం వలస ఆదివాసీల అధ్వర్యంలో రాచన్నగూడెంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి 22 గ్రామాలనుంచి ముఖ్య నాయకులు హాజరై వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. తమపై ప్రభుత్వం వివక్ష చూపుతుందని, దీనిమూలం గా రెండోవ తరగతి పౌరులుగా అవమానం చవిచూస్తున్నామని అవేదన వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా పోడు సాగుచేస్తుంటే ప్రభుత్వం తమకు హక్కు పత్రాలు ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తుందన్నారు. తమ గ్రామాలకు నేటికీ ఎలాంటి గుర్తింపు లేకుండా నిత్యం సమస్యలతో సతమతం అవుతున్నామన్నారు. ఆదివాసీలు ఐక్యంగా పోరాడి హక్కులు సాధించు కోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మడకం రవి, వెట్టి ముఖేష్, సాయం మంగు, మడవి ఎడమ, సోయం లక్ష్మణ్, నందులాల్, చందు, రమేష్ పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

**మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.. డా. కృష్ణ దీపక్ రెడ్డి**




**అశ్వారావుపేట, జూన్ 13, ప్రజాజ్యోతి**

గ్రామాలలోని ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా దోమలను నియంత్రించడం సాధ్యమవుతుందని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కృష్ణ దీపక్ రెడ్డి అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దబ్బతోగు గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 32 మందికి సాధారణ, చిరు వ్యాధులకు చికిత్స అందించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని అందువలన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామాలలోని ప్రజలకు ఆరోగ్యకరమైన సమస్యలు వస్తే వెంటనే క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బందికి తెలియజేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ శ్రీనివాస్ వైద్య సిబ్బంది సావిత్రి రవి, పలువురు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ రోడ్డులో వీధిలైట్లు పునరుద్ధరించండి



**మణుగూరు, జూన్ 13, ప్రజాజ్యోతి**

కూనవరం రైల్వే గేట్ నుండి మణుగూరు రైల్వే స్టేషన్ వరకు వీధిలైట్లు పునరుద్ధరించాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంగం ఆధ్వర్యంలో గురువారం ఏరియా ఇంజనీర్ ఎం నర్సిరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ రైల్వే స్టేషన్ రోడ్డులో వీధిలైట్లు వెలగకపోవటంతో రైలు ప్రణికులతో పాటు ఇదే రోడ్ లో రాత్రి వేళల్లో ప్రయాణించే సింగరేణి పునరావాస న్యూ పద్మగూడెం, రాయన్న పేట గిరిజనులు రాత్రి వేళలో ఇబ్బంది పడుతున్నారన్నారు. వీధిలైట్ల ఏర్పాటుతో పాటు ఆకతాయిలు వాటిని పగలగొట్టకుండా తగు జాగ్రత్తలు కూడా పాటించాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు ఏ మంగీలాల్ పాల్గొన్నారు.